19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 01 ఆగస్టు 2025 | పేజీలు : 8

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 31:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులలు సూచించారు. గురువారం జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక -2లో

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి





**-పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 31: అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రం లోని స్థానిక శ్యాం సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొని గొల్లపల్లి మండలానికి మంజూరైన 1658 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 67 లక్షల రూపాయల విలువ గల 67 కళ్యాణ లక్ష్మీ చెక్కులను,18 లక్షల 41వేల రూపాయల 65 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదా రులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహిం చాలని, అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని తెలిపారు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి,మండల తహసిల్దార్ ,ఎంపీడీవో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన
## అధికారుల సేవలు స్ఫూర్తివంతం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 31:** పదవీ విరమణ పొందిన అధికారుల సేవలు స్ఫూర్తివంతమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎండీ. అహ్మద్ పాషాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయన్నారు. సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన వీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ -2లో

## బ్లాక్ మార్కెట్‌లో బియ్యం అమ్మే వారు కార్డు రద్దు చేసుకోండి

**-ప్రతి లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ**
**-ప్రతి సంక్షేమ పథకలను లబ్దిదారులు వినియెగించుకోవాలి**
**-జగిత్యాల జిల్లా అధనపు కలెక్టర్ బిఎలత**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (31):** ప్రభుత్వం నిరుపేద కుంటుబలకు అందిస్తున్న రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ లో బియ్యం అమ్మే వారు రేషన్ కార్డు రద్దు చేసుకోవలని జగిత్యాల జిల్లా అధనపు జిల్లా కలెక్టర్ బి ఎ లత అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని రైతు వేదికలో ఇబ్రహింపట్నం మండలం లోని గ్రామలలోని లబ్దిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అందచేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు పోందిన వారు రేషన్ పోందలన్నారు. బ్లాక్ మార్కెట్ లలో విక్రయాలు చేస్తె కేసులు నమెదు చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చే బియ్యం తినటం ఇష్టం లేనివారు వెంటనే కార్డులు రద్దు చేసుకోవలన్నారు. ఇందిరమ్మ ఇంటీ లబ్దిదారులు 4వందల నుండి 6 వందల అడుగుల లోపు నిర్మాణం చేసుకోవలన్నారు. ఎప్పుడు తహశీల్దార్, ఎంపీడీవో ,సంబదిత అదికారులు ఇంటి నిర్మాణం పరిశీలించి ఇసుక, సిమెంట్, సలక తదితర సామాగ్రి లలో దరల నియంత్రణ ఎలా ఉందో పరిశీలించి అదికధరలు తిసుకునే వారి పైన చర్యలు తిసుకోనీ ఇండ్లు నిర్మాణం అయ్యేల -2లో

## మా ప్రతి అడుగు ప్రజల కోసమే

**-యూఎస్ కాన్సులేట్ సందర్శకులకు తప్పనున్న తిప్పలు**
**-రూ.1.5 కోట్లతో 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'**
**-లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 31:** మా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.గురువారం హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 1.5 కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఎక్కడెక్కడె ఏం అవసరమో గుర్తించి... అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయిం టింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుం డా, ప్రజల రోజువారీ జీవితాల్లో - 2లో

## బ్లాక్ మార్కెట్‌లో బియ్యం అమ్మే వారు కార్డు రద్దు చేసుకోండి

చుడలన్నారు.అనతరం ఇబ్రహింపట్నం మండలనికీ నుతనంగా వచ్చిన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ ను శాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్,సివిసప్లయ్ డిఎం జితేంద్ర ప్రసాద్,ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్,డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్,అయాగ్రామల నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన

## అధికారుల సేవలు స్ఫూర్తివంతం

వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రతి అడుగు ప్రజల కోసమే

మార్పు తెచ్చేందుకు మా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనం' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'తెలంగాణ %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి. మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది. ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ.31,500 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని చెప్పారు. ఈ కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రమాదకరమైనది లంగ్ క్యాన్సర్ !

క్యాన్సర్ వ్యాధి అంటేనే భయపడతాం. క్యాన్సర్ వ్యాధికి పూర్తి చికిత్స పద్దతులు లేవవి కంపించి పోతాం. క్యాన్సర్ వ్యాధుల్లో విస్తృతమైనదిగానే కాకుండా ప్రాణాంతకమైనదిగా ఊపిరితిత్తుల లేదా లంగ్ క్యాన్సర్‌ను గుర్తించారు. తొలుత వ్యాధి లక్షణాలు కనుపించకపోవడంతో అంతిమ దశలో నిర్థారణ జరిగి ప్రాణాంతక దుస్థితికి చేరుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ పట్ల అవగాహన కొరవడడం, ఆలస్యంగా రోగ నిర్థారణ జరగడం, నివారణ మార్గాలను ప్రచారం చేయడం, ఈ వ్యాధి పట్ల పలు అపోహలు చక్కర్లు కొట్టడంతో దీని పట్ల సంపూర్ణ కనీస జ్ఞానం కలిపించడానికి ప్రతి ఏట 01 ఆగష్టు రోజున "ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం (వరల్డ్ లంగ్ క్యాన్సర్ డే)" పాటించడం 2012 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం - 2025 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

### తల్లిపాలకు మించిన ఆహారం లేదు...

# తల్లిపాలకు ప్రత్యామ్నాయం కానరాదు



పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇంక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి. నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యామ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం. తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్థం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామంది శిశువులకి తల్లిపాల రుచి అందడం లేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించకుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం. తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్నామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు. ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్ధక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు... పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు - పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది. తల్లి పాలకు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది. తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. అలాగే తల్లికి కల లాభాలలో తల్లిపాలు ఇచ్చినందు వలన తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహద పడుతుంది. మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా స్త్రీని కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధులు నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# భారత జాతీయోద్యమ పిత బాలగంగాధర తిలక్

**ఆగస్టు 1...తిలక్ వర్ధంతి**



బాలగంగాధర తిలక్ (జూలై 23, 1856 - ఆగష్టు 1, 1920) స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న తొలితరం త్యగమూర్తులతో బాలగంగాధర తిలక్ అగ్రగణ్యులు. ఆయనను భారత జాతీయోద్యమ పితగా పేర్కొంటారు. తిలక్ జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర మరిచి పోలేనిది. భరత జాతిని స్వాతంత్ర్య సమరోత్సాహంతో జాగృత మొనర్చిన మహానేత లోకమాన్య తిలక్. అందుకే ఆయనను భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల కారకుడుగా భావిస్తారు. బాలగంగాధర తిలక్ 1856 జూలై 23వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరిలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు, ఉపాధ్యాయుడు. బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణిత శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరచేవారు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటి తనం ఆయన సహజ గుణం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్య నభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకరు. ఆంగ్ల విద్యను అందుకున్న తొలి తరం భారతీయులలో అగ్రగణ్యులు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయులు అనుభవిస్తున్న బానిసత్వం గురించి తెలుసుకున్న వర్గంలో కూడా తిలక్ అగ్రగణ్యులే.తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు అతను తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకు వచ్చింది. ఆయన అక్కడ ఆంగ్లో-వెర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్య సించారు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే అతను తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయారు. మెట్రిక్యు లేషన్ చదువు తున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరారు. 1877లో అతను గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పట్టభద్రు డయ్యారు. ఆ తర్వాత తన చదువును కొనసాగించి ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారు. తిలక్ 1890లో కాంగ్రెస్ లో చేరారు. కానీ త్వరలోనే కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మారు. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాల గురించి మెతక వైఖరి తో చర్చించడానికే పరిమితం అయ్యేది. మితవాదుల ధోరణి సమ్మతంగా ఉండేది కాదు.

# రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపించాలి

**-ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (31) :** రైతులు నానో యూరియా వాడకం పట్ల మెగ్గు చూపించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ సూచించారు.గురువారం ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో క్షేత్రస్థాయి లో నానో యూరియా వినియోగం పట్ల అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఖరీదైన ఎరువులు,అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేస్తున్నాయని,ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో కంపెనీ ద్వారా తీసుకొచ్చిన నానో యూరియా రైతులకు ఒక కొత్త ఆశాకిరణంగా నిలుస్తోందని రైతులు నానో యురియ వాడి అదిక దిగుబడి సాదించాలన్నారు.

**నానో యూరియా అంటే ఏమిటి?**

నానో యూరియా అనేది పరంపరాగత గ్రాన్యూలర్ యూరియాకు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపంలోని ఎరువు. దీనిలో నత్రజని అణువులను నానో స్థాయిలో తయారు చేసి,ద్రవంగా ఉంచుతారు.దీని కారణంగా పంటలు వాటిని త్వరగా మరియు సమర్థంగా గ్రహించగలవు.సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం - 500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్,45 కిలోల గ్రాన్యూలర్ యూరియాకు సమానంగా పని చేస్తుంది. మట్టిలో నత్రజని నష్టం తగ్గుతుంది - ఇది సాధారణ యూరియా లాగా నేల ద్వారా వృథా కాకుండా, మొక్కపైభాగనా పిచికారీ చేయడం వల్ల నేరుగా ఆకుల ద్వారా పంట గ్రహిస్తుంది.పర్యా వరణానికి హానికరం కాదు-నానో టెక్నాలజీ కారణంగా ఇది మట్టి, నీటి నాణ్యతను చెడగొట్టదు.ముడి ఖర్చులు తగ్గిస్తుంది - రైతులకు మితమైన ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంది.వాడే విధానం: పంటలకు రెండుసార్లు స్ప్రే చేయాలి మొదటి దశలో 30-35 రోజులకు, రెండవ దశలో 50-55 రోజులకు వాడలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఇఓ వినోద్ రైతులు సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి 1.52 లక్షలు సాయం

**రామ కిష్టయ్య సంగన భట్ల**



రోడ్డు ప్రమాదానికి గురై బ్రెయిన్ సర్జరీ కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓ నిరుపేద యువకుడికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.52 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. ధర్మపురికి చెందిన అక్కనపల్లి రాజు అనే యువకుడు 5 ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురవడంతో బ్రెయిన్ సర్జరీ చేయించారు.ప్రస్తుతం మరోసారి బ్రెయిన్ సర్జరీ చేయించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.రాజు తండ్రి 5 ఏళ్ల క్రితం మరణించగా తల్లితో కలిసి అదే ఇంట్లో ఉంటున్నాడు.వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, వీరి దీన స్థితిని గమనించిన ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి జూలై 4 న ఫేస్ బుక్‌లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు.ఎన్నారైలు,ఇతర దాతలు రూ.1.52 లక్షలు విరాళాలు రాజు తల్లి అంజలి బ్యాంక్ ఖాతాకు పంపించారు. వాటిని స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి బాధిత కుటుంబాలకి ఎస్సై ఉదయ్ కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాధవ రావ్ తో కలిసి పంపిణీ చేశారు. దాతల సాయంతో వైద్యం చేయిస్తారని రమేష్ తెలిపాడు.

# జడ్జి, ఏపీపీలకు సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 31 :** తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం ఎన్నికల్లో కోరుట్ల కోర్టు ఇంచార్జి జడ్జి నారం అరుణ్ కుమార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంఘం ఎన్నికల్లో ఇంచార్జి ఏపీపీ ప్రణయ్ జాయింట్ సెక్రటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇద్దరిని ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్జి నారం అరుణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ పట్ల తనలో ఉన్న నిబద్ధతను గుర్తించి అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. న్యాయసేవల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇదొక గర్వకారణమైన విషయమని,వారి విజయం కోరుట్ల న్యాయ కుటుంబానికి గౌరవాన్ని తెచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఖజానాదారు ప్రేమ్, స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివరాజు, గోనే సదానంద్ నేత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మరిపల్లి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు ముబీన్ పాషా, బోయిని సత్యనారాయణ, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేల వేతనం అందించాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 31 :** మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేల వేతనం అందించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 1 నుండి నిరవధిక సమ్మె చేపడుతామని ఏఐటియూసి తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు వెన్న మహేష్ ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టరేట్ ఏవో, జిల్లా విద్యాధికారి సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలని, కొన్నేళ్లు పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఆగస్టు 6,7వ తేదీల్లో జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపడుతామని, ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్1 నుండి నిరవధిక సమ్మె చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎస్.పద్మ, జి. శారద, ఏ. రాధా, కె.సరస్వతి, ఎండి. షంషీర్, దేవదాస్, ఎం. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి,మేట్‌పల్లి , జూలై 31 :** మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి కూతురి వివాహనికి మేట్ పల్లి పట్టణంలోని వి ఆర్ ఎం గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ వారితో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూలై 31 :** మండలం వెల్లుల్ల గ్రామం లో రైతు వేదికలో సబ్ కలెక్టర్. బి ఎస్ లత, ఎమ్మెల్యే తో కలిసి వెల్లుల్ల గ్రామానికి సంబంధించిన రేషన్ కార్డ్స్ పంపిణి చేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్,ఎమ్మార్వో నీతా, సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతి,మరియు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, ముద్దం ప్రశాంత్, కోరే రాజ్ కుమార్,జీదుల శ్రీలోక్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్‌కు ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 31 :** కరీంనగర్ ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా బుధవారం పదవి విరమణ పొందారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు జగిత్యాల జిల్లాకు చెందిన ఇంటలిజెన్స్ విభాగంలో పని చేసే అధికారులు, సిబ్బంది పాల్గొని గౌస్ బాబానును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటలిజెన్స్ అధికారి గౌస్ బాబా జగిత్యాల డిఎస్పీగా పని చేసిన సమయంలో ఆయన అందరితో కలుపుగోలుగా ఉండేవారని, వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఇంటెలిజెన్సీ విభాగం జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్, ఎస్సై వెంకన్న, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, రియాజ్, ఫీల్డ్ అధికారులు రషీద్,రాము,శ్రీధర్ రావు, కొమురయ్య, హెూంగార్డులు సంపత్, తిరుపతి తదితరులు పాల్గొని అడిషనల్ ఎస్పీ గౌస్ బాబాకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దొంగతనం కేసులో నిందితునికి 3ఏళ్ల జైలుశిక్ష

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 31 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని నెరేళ్ల సాంబ శివ దేవాలయంలో మార్చి 4న హుండీ దొంగతనం చేసి సిసి కేమెరా లు ధ్వంసం చేశారు. ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి తన సిబ్బందితో కలిసి దొంగతనం చేసిన నిందితుడు ఉబ్బిడి శేఖర్ అలియాస్ విబ్బిడి శేఖర్ ను గుర్తించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు కానిస్టేబుల్ మహేష్ సాక్షులను ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, వేయి రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి ఏగి జానకి తీర్పునిచ్చారు. దొంగతనం కేసును త్వరగా ఛేదించిన ఎస్ఐ ఉదయ్ కుమార్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# కొండగట్టులో వసతుల కల్పనలో నిర్లక్ష్యం

### -జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జులై 31 :** కొండగట్టులో వసతుల కల్పనలో నిర్లక్ష్యంపై గురువారం కొడిమ్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులైన అక్కపెల్లి రవీందర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అసౌకర్యములే దర్శనమిస్తున్నాయని, సామాన్య భక్తులు తమ మొక్కులు తీర్చుకోవాలంటే ఎన్నో ప్రయాసలు పడవలసి వస్తుందన్నారు. మెట్ల మార్గాన వెళ్లి స్వామి వారిని దర్శించుకోవాలని కోరుకునే భక్తులకు మెట్ల మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ మార్గం సరియైన నిర్వహణ లేక మెట్లపై చిన్న చిన్న చెట్లు.. ఇరువైపుల పొదలు పెరిగి.. చీమలు,పాములు,తేలు కనబడుతున్నాయని భక్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ మెట్ల మార్గం అభివృద్ధి కోసం రేకులతో చలువ పందిళ్లకు నిధుల కేటాయింపు పై హామీలు ఇచ్చిన అవి అమలుకు నోచుకోలేదని, అలాగే రోప్ వే కొరకు కూడా హామీ ఇచ్చిన దాని ఊసే లేదన్నారు. శ్రావణమాసం సందర్భంగా వచ్చే భక్తులు సౌకర్యాల లేమితో అవస్థలు పడుతున్నారని, కోనేరులో పరిశుభ్రత పాటించక పోవడం, పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చేయకపోవడం వల్ల దుర్గంధం, దోమల వ్యాప్తి జరుగుతుందన్నారు. రాత్రి వేళలో అంజన్న సన్నిధిలో నిద్రించే వారికి వసతులు లేవని, ఆలయ ప్రాంతంలో అధిక రేటుతో విక్రయాలు జరుగుతున్నా పట్టించుకునే వారు లేరని, ఇన్ని ఇబ్బందులకు ఎదుర్కొంటున్న సామాన్య భక్తులకు ప్రత్యేక దర్శనం పేరిటకూడా సాధారణ దర్శనంకు అసౌకర్యం కలుగుతుందన్నారు. శ్రావణమాసం సందర్భంగా కొండపైకి మరిన్ని బస్సులు నడిపించి సౌకర్యం మెరుగుపరచాలని కోరారు. ఈ విషయాలను అధికారులు పరిశీలించి, పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో హాకీమ్ కు ఫిర్యాదు చేసినట్లు కొడిమ్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ తెలిపారు.

# పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 31 :** కోరుట్లలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడారు వారి సమస్యలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపటి ప్రభుత్వ కాలంలో విద్యార్థులను హైదరాబాద్‌లోని టీ-హబ్, వి-హబ్ లకు తీసుకెళ్లామన్నారు. ఈసారి కూడా ఆగస్టు 14వ తేదీన మెట్‌పల్లి, కోరుట్ల డిగ్రీ కళాశాలల నుండి సుమారు వందమంది విద్యార్థులను టీ-హబ్ సందర్శనకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యనందుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజ్ఞప్తిపై, కళాశాల సమీపంలో ఆర్టీసీ బస్సులు ఆగకపోతున్నాయన్న విషయాన్ని తెలుసుకొని, జగిత్యాల డిపో ఆర్.ఎం.తో మాట్లాడి అక్కడ బస్సు ఆగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కళాశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, చెట్లు తొలగించాలని శానిటరీ




ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో మద్యం సేవన జరిగుతోందన్న విద్యార్థుల ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మెల్యే, కోరుట్ల ఎస్‌ఐతో మాట్లాడి ప్రత్యేక పేట్రోలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## జేఎన్టీయూకి 75 ఎకరాల స్థలాన్ని కేటాయించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 31 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జెఎన్టీయూకి 75 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు జెఎన్టియూ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ జెఎన్టీయూ ఏర్పడి 15ఏళ్లు పూర్తి అవుతుందని, ఇటీవలే స్వయంప్రతిపత్తి హోదం పొందిందని, జెఎన్టియూకి 75 ఎకరాల స్థలం కేటాయిస్తే యూనివర్సిటికి అనుగుణంగా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో జగిత్యాల జిల్లాలో ఎంసెట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపితే గత ఏడాది నాచుపల్లి జెఎన్టియూలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్లు స్పందించి జెఎన్టియూకి 75 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భరత్, శివ, సంజయ్, చరణ్, రోహిత్, రాహుల్, సిద్దార్థ్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలను విడుదల చేయాలి



### -మంత్రి అడ్లూరికి విన్నవించిన ఎస్ఐఓ నాయకులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 31 :** రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్ఐవో కార్యదర్శి మహమ్మద్ హమ్మదుద్దోన్ మాట్లాడుతూ 2024-25 ఏడాదికి 1.21 లక్షల విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, గత ఏడాదికి సంబంధించిన 1.54లక్షల దరఖాస్తుల్లో 40 మందికి మాత్రమే ఉపకార వేతనాలు మంజూరు అయ్యాయని, దీంతో విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై స్పందించిన మంత్రి అడ్లూరి విద్యార్థుల ఉపకార వేతనాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జగిత్యాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జులై 31 :** చిన్న, సన్నకారు మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ(ఎస్ఎంఏఎం) పథకం ద్వారా రాయితీపైన వ్యవసాయ సామాగ్రిని అందజేస్తుందని అర్హత గల రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. ఈ పథకానికి చిన్న, సన్నకారు మహిళా రైతులకు 40 శాతం ఎస్సీ,ఎస్టీ రైతులకు 50శాతం సబ్సిడీపైన ట్రాక్టర్లకు సంబంధించిన పవర్ వీడర్,బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్,సీడ్కమ్ ఫర్టిలైజర్ డ్రిల్,బ్రష్ కట్టర్,రోటోవెటర్స్,పవర్ టిల్లర్,స్ట్రా బేలర్స్ వంటి వ్యవసాయ సామాగ్రిని కేంద్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తుందని దరఖాస్తు చేసుకొని రైతులు పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డ్, దరఖాస్తు ఫారం,ట్రాక్టర్ యంత్రాలకై ఆర్సీ కార్డుతో సంబధిత మండల వ్యవసాయ కార్యాలయంలో,వ్యవసాయ విస్తరణ అధికారి రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నూతన బస్సును ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 31 :** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట్ గ్రామంలో మల్లన్నపేట,శంకర్రావుపేట, వెంగలపూర్, నందిపల్లె మీదుగా నడిచే నూతన ఆర్టీసీ బస్సును గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు మంత్రి అడ్లూరి మల్లన్నపేట్ గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం



**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 31 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో గురువారం భారాస పార్టీ జెండా ఎగురవేసి పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ఐకమత్యంగా ఉంటూ మండలంలో అన్ని స్థానాలను కైవసం చేసుకునే ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి చెప్తూ గతంలో భారాస ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను వివరిస్తూ పార్టీ బలోపేతానికి ఏకతాటిగా కంకణబద్ధులై పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 31 :** కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో ఆగస్టు 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైద్రాబాద్ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధమని,పట్టణ వ్యాపారులు అధికార యంత్రాగానికి సహకరించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగిస్తే రూ.5 వేల నుండి 25 వేల వరకు జరిమానాలు విధిస్తామన్నారు. కోరుట్ల పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో పాట నిర్మాతకు సన్మానం



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 31 : తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో బ్రహ్మం గారిగాన సుధాపాట నిర్మాతకు మరియు దర్శకునికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం కమాన్ వద్ద కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దల లక్ష్మయ్య, కార్యదర్శి గోష్కి శంకర్ ఆధ్వర్యంలో పాట నిర్మాత కాయితోజు పవన్ కుమార్, రచయిత రంగు గోవర్ధన్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దల లక్ష్మయ్య మాట్లాడుతూ..కాయితోజు పవన్ కుమార్ నిర్మించిన బ్రహ్మంగారి గాన సుధా పాటలో ఒక దళితుడైన కక్కయ్యకు షట్ చక్రాలను ఆ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అంటరానితనంతో ఈ దేశ మూల వాసులను ఉరవతల పెట్టగా, వారిని అక్కున చేర్చుకొని, కక్కయ్య స్వామికి షట్ చక్ర సాధన బోధన చేసి, బ్రహ్మ జ్ఞానం బోధించారు. ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుడైన కక్కయ్య స్వామికి ఒక మఠం ఏర్పడేలా చేసారు.అలాంటి మహిమాన్వితులైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి చరిత్రను కాయితోజు పవన్ కుమార్ నిర్మించిన పాటలో అద్భుతంగా కక్కయ్య స్వామి వారిని చూపించారని కొనియాడారు. భవిష్యత్తులో కాయితోజు పవన్ కుమార్ మరిన్ని పాటలు సినిమాలో నిర్మించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుబ్బాసి చందు,మహిళా అధ్యక్షులు కొండ్ర స్వరూప, నాంపల్లి శ్రీనివాస్. బామండ్ల మల్లేశం పడకంటి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్**

చురకలు ప్రతినిధి కమాన్ పూర్,జూలై 31 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలంలోని జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయీ ద్ అన్వర్ అన్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం అహోర్నిషలు శక్తివంచన లేకుండా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్ అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని వారి నివాస గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.కమాన్ పూర్ మండలంలో గ్రామ గ్రామాన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీలో పాత.. కొత్త అనే తేడా లేకుండా నాయకులను, కార్యకర్తలను అందరిని కలుపుకుంటూ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతకు న్యాయం చేసే విధంగా ముందుకు సాగుతామన్నారు. తనపై ఎంతో విశ్వాసంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులతో పాటు తన నియామకానికి కృషి చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకర్ల సమావేశంలో పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, నాయకులు మల్యాల తిరుపతి, ఎం. ఏ రఫిక్, కటకం రవిందర్, కటకం నారాయణ, , కమ్మగోని మల్లయ్య గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, నరేందర్, నగునూరి నర్సయ్య గౌడ్, వెంగళి తిరుపతి, మల్యాల మహేష్ గౌడ్, బోనాల సత్యనారాయణ, మెడగొని విజయ్, పంజా సాయిరాం, అనవేన లక్ష్మీరాజం, ఇనగంటి రామ్మోహన్ రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధ్యం : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**-దమ్మన్నపేట, మండేపల్లి గ్రామాలలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆన్ లైన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 31 : విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధ్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గంభీరావుపేట,తంగళ్లపల్లి మండలంలోని దమ్మన్నపేట, మండేపల్లి గ్రామాలలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు.పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని,ఢిల్లీలో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని అన్నారు.ప్రతి రోజు కనీసం 2గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని,దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్‌లో ప్రారంభం అవుతాయని అన్నారు.కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ జయంత్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితం

## పిల్ల పాపలతో సంతోషంగా ఉండాలి



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 31 : శేష జీవితం పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలి అని సింగరేణి వివిధ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు అన్నారు. గురువారం ఆర్ జి శ్రీ పరిధిలోని ఓసిపి1లో ఆపరేటర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఐఎన్టియుసి నాయకుడు వెంకటస్వామికి గనిలో ఘన వీడ్కోలు సన్మానం నిర్వహించారు.సింగరేణి ఆర్జి3 ఓసీ1 గనిలో సుదీర్ఘకాలం ఈపి ఆపరేటర్ గా పనిచేస్తూ 61వ సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్న ఐఎన్టీయూసీ గని పిట్ కార్యదర్శిగా కొనసాగుతున్న గునిగంటి వెంకటస్వామి దంపతులను ఐఎన్టియుసి, వివిధ కార్మిక యూనియన్ నాయకులు, తోటి ఉద్యోగులు, అధికారులు, తనతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, తన గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనను సన్మానించి జ్ఞాపికలు, పూల బొకేలు, పూలదండలతో స్వీట్ అందజేసి శాలువాలు, టవాలులు కప్పి ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఓసీ1 సైట్ ఆఫీస్ నందు యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో గని ప్రాజెక్ట్ అధికారి జంగిటి రాజశేఖర్, ఇన్చార్జి మేనేజర్ బైరి రమేష్, అధికారుల సంఘం ప్రతినిధి మధు, ఐఎన్టియుసి నాయకులు కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్, ఆర్జి3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, నాయకులు జక్కుల దామోదర్, కొలిపాక సారయ్య, యం.ప్రభాకర్ రెడ్డి, శైలజ, కిషన్ నాయక్, మోతుకూరి సాంబయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, సతీష్, రాజన్న, రంగు దిలీప్, రఘు, తిరుమలేష్, ఆనంద్, జక్కుల చంద్రయ్య, రవికుమార్, జంజర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పలు తండాలలో ఎక్సైజ్ దాడులు

**-300 లీటర్ల పానకం ధ్వంసం**

**-20 కిలోల బెల్లం10 కిలోల పటిక 20 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**- మూడు కేసుల నమోదు నలుగురు వ్యక్తుల అరెస్టు**

**-ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ వెల్లడి**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 31 : ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కిష్ట నాయక్ తండా ,అల్మాస్పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో దాడులు నిర్వహించి 300 లీటర్ల పానకం ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లం 10 కిలోల పటిక 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరచుకొని మూడు కేసుల నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడులలో డి టి ఎఫ్ ఎస్ ఐ శైలజ, సిబ్బంది రాజు కిషోర్ మల్లేష్ వర్మ హమీద్ సుమన్ రాకేష్ లు పాల్గొన్నారు గ్రామాలలో నాటు సారా కానీ తయారికి సంబంధించిన ముడి సరుకులు కానీ ఎవరైనా కలిగి ఉన్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ మంత్రి



చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూలై 31 : హైదరాబాద్ శివారులోని హోటల్ మ్యారియట్ లో గురువారం ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి నిశ్చితార్థ వేడుక జరిగింది. ఈ వేడుక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ రమణ నివాసంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక నాయకులు ఎలగందుల చంద్ర శేఖర్, ఏసీఎస్ రాజు పలువురు నాయకులు వేడుకలో పాల్గొన్నారు.

# సన్నాలకు బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారు ఇచ్చుడే

**-మేము కొట్లాడితేనే కాంగ్రెస్ పార్టీ సన్నాలకు బోనస్ ఇచ్చిందని చెప్పుకోవడం కోసమే బిజెపి దొంగ దీక్షలు దొంగ రస్తారోకోలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 31 :** బిజెపి పార్టీ లాగా మాట ఇచ్చి తప్పించుకునే వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, ఏఎంసీ డైరెక్టర్ సూడిద రాజేందర్లు మాట్లాడారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లాగానే బిజెపి పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారంగా మాట తప్పకుండా ప్రతి ఒక్క హామీ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చి తీరుతుందని ఆయన అన్నారు.మాట ఇచ్చి తప్పించుకునే అలవాటు బిజెపి పార్టీ వాళ్ళకు ఉండవచ్చు కానీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి లేదని మొన్ననే ప్రతి పంటకు సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారని చెప్పిండంటే ఇచ్చుడేనని ఆయన గుర్తు చేశారు.మేము కొట్లాడితేనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని చెప్పుకోవడం కోసం బిజెపి పార్టీ దొంగ దీక్షలు ఈ దొంగ రాస్తారోకోలు అని ఆయన విమర్శించారు,నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుడూ కాదు ముఖ్యమంత్రిని విమర్శించే ముందు ఆలోచనలు చేసి మాట్లాడాలని ఆయన హితువు పలికారు,కల్ల బొల్లి మాటలు మానుకోవాలని అనవసరంగా విమర్శిస్తే ఇక ఊరుకోబోమన్నారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు రస్తారోకోలో మాట్లాడిన విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఒక రాజకీయ పార్టీగా రైతులకు బోనస్ రాలేదని అడగటం తప్పు లేదు వర్షాకాలం పంటకు బోనస్ వేశాం ఈ కాలం పంట కు కూడా ప్రభుత్వం వేయడానికి సిద్ధంగా ఉందన్నారు, కాకపోతేకాకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా అంతా ఖాళీ చేసి కూర్చుంది కాబట్టి ప్రభుత్వం మొన్ననే రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేసింది కాబట్టి ప్రభుత్వం యూరియా సరపరలో క్రిమిసంహారక మందుల విషయంలో రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి పనిచేస్తుందన్నారు.గత ప్రభుత్వం ప్రతి ఏటా కొనుగోలు కేంద్రాల్లోతూకం పేరుతో రైతులను నష్ట పరిచి అన్యాయం చేశారు రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత తూకంలో మోసాలు జరగకుండా రూపాయి నష్టం లేకుండా రైతుల నుంచి వరి ధాన్యాన్ని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందనే విషయం ఆయన గుర్తు చేశారు.ముఖ్యమంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు,హుందాతనంగా మాట్లాడడం బిజెపి పార్టీ నాయకులు నేర్చుకోవాలన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు ఒక్క మాట అంటే మేము 10 మాటలు అనవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు , తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి అప్పుల రాష్ట్రంగా మార్చింది దీంతో ఖజానా ఖాళీ అయి రైతులకు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగినది వాస్తవం కాదా మీకు తెలువదా అన్నారు.ఏఎంసీ డైరెక్టర్ సుడిదా రాజేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకుల రాస్తారోకో అర్థంపర్థం లేని రాస్తారోకో అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగం గౌడు, బండారి బాల్రెడ్డి, నంది కిషన్ పొన్నాల మల్లారెడ్డి లాల, గంట బుచ్చా గౌడు మెండే శ్రీనివాస్ యాదవ్ , ఎద్ల రాజ్ కుమార్, షకీల్ బాయ్, రామ్ సింగ్ నాయక్, చంద్రారెడ్డి, కొత్తపల్లి నర్సింలు మద్దుల శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# టిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 31 :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యం,జున్ను రాజేందర్లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్నారని ప్రశంసించారు. ఎటువంటి జీతభత్యాలు తీసుకోకుండా సామాజిక సేవలో తమ జీవితాలను కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివేళలా, అన్ని విధాల సహకారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు ద్యావర సంజీవరాజు,ఎం.రవీందర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణికుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాగం రమేష్,కాసం శ్రీనివాస్ రెడ్డి,పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి లు అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు వేముల కృష్ణ,ఎండి ఆజం,చింతా రోజా, గోపాడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, బాస మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్కల మల్లమ్మకు నివాళులు అర్పించిన ఉద్యమకారులు, జర్నలిస్టులు

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జూలై 31 :** శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన పలకల మల్లమ్మ గురువారం ఉదయం వృద్ధాప్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వరంగల్ ఎం.జి.ఎం. ఆసుపత్రిలో గురువారం ఉదయం మృతి చెందారు. పల్కల మల్లమ్మ పార్థివదేహానికి ఆమె స్వగ్రామం గద్దపాకలో గురువారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. పలువురు సామాజిక ఉద్యమకారులు, జర్నలిస్టులు ఆమె పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. మల్లమ్మ గారి



కుమారులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, రాజిరెడ్డి తో పాటు మిగతా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. మల్లమ్మ గారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మల్లమ్మగారి పార్థీవదేహానికి నివాళులు అర్పించిన సామాజిక ఉద్యమకారుల్లో ఆవునూరి సమ్మయ్య,భీమోజు సదానందం,పొడిశెట్టి వెంకటరాజం, కొంగల రామచంద్రారెడ్డి, వేల్పుల జాన్ వెస్లీ, సీనియర్ పాత్రికేయులు కె.సురేషబాబు, టివి5 ప్రతినిధి మక్సూద్, సివీఆర్ న్యూస్ ప్రతినిధి చందు తదితరులు ఉన్నారు. మల్లన్న మృతికి మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, కాంగ్రెస్ నేత ప్రణవ్ తదితరులు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ఎంపీ నిధుల కోసం నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి జులై 31 :** మెట్‌పల్లి నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఎంపీ ఫండ్స్ నిమిత్తం రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ చిట్నెని రఘు అన్న ను కలిసి వారి ద్వారా పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ అన్న కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మా సంఘం అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించగలరని ఇట్టి వినతిపత్రం ద్వారా వారు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ , ఉపాధ్యక్షులు నడికుడ పెద్ద సాయన్న , ప్రధాన కార్యదర్శి వెల్లుల్ల సతీష్,కోషాధికారి చిట్యాల సత్యనారాయణ, కొదురుపాక ముత్తయ్య,సమ్మెట గంగాధర్,కథలపురం గోపి తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో మరిచిన బ్యాగ్, ప్రయాణికురాలికి అందజేసిన కంట్రోలర్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 31 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన ఓ మహిళ మంచిర్యాల డిపోకి చెందినబస్సులోదుస్తులు విలువైన వస్తువులు గల బ్యాగ్ మర్చిపోగా వెల్గటూర్ బస్టాండ్ కంట్రోలర్ బండారి సత్తయ్య కు విషయం తెలుపడంతో వెంటనే స్పందించిన కంట్రోలర్ ఆ బస్సు డ్రైవర్ కు చరవాణి ద్వారా సమాచారం అందించి బస్సు తిరుగు ప్రయాణంలో బ్యాగ్ తెప్పించి ప్రయాణికురాలికి అందజేశారు.సరైన సమయం లోస్పందించి విలువైన వస్తువు లున్న బ్యాగ్ ను తెప్పించి ప్రయాణికురాలికి అందించి ఉదారత చాటిన కంట్రోలర్ సత్తయ్య ను పలువురు అభినందించారు.

# సిపిఐ పార్టీ నుండి కిన్నెర మల్లవ్వ సస్పెండ్

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 31 :** కరీంనగర్ నగరంలోని పద్మ నగర్ కు చెందిన కిన్నెర మల్లవ్వ ను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బుధవారం రోజున పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు అధ్యక్షతన జరిగిందనీ, ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రి వెంకటస్వామి లు హాజరైనారని పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా ఆహ్వానిత కార్యవర్గ సభ్యురాలుగా, భారత జాతీయ మహిళా సమాఖ్య. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ.జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న కిన్నెర మల్లవ్వ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి,పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పదుతుందనే ఆరోపణలు రావడంతో విచారణ కమిటీ వేయడం జరిగిందని, కమిటీ విచారణ చేసి జిల్లా పార్టీకి అందించడంతో రిపోర్ట్ ను కార్యవర్గ సమావేశంలో చర్చించి సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మల్లవ్వ ను సంవత్సరం పాటు సిపిఐ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.ఇప్పటి నుండి పార్టీ కార్యకర్తలు,నాయకులు మల్లవ్వ ను పార్టీ నాయకురాలిగా గుర్తించ వద్దని పార్టీ శ్రేణులకు శ్రీనివాస్ సూచించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 31 : మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు,కూడు,గుడు,గుడ్డ అమలు , దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్,కడెం, ఎల్లం పల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ,మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిరుచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు

# యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 31 :** అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరమవుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కమాన్‌పూర్ వ్యవసాయ సొసైటీలో 558 బస్తాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 31 :** కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 558 యూరియా బస్తాలు స్టాక్ ఉన్నట్లు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్‌పూర్ వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఉదయం 710 బస్తాలు యూరియా ఉండగా అందులో 152 యూరియా బస్తాలు విక్రయించారు. అందుబాటులో 558 బస్తాలు కలవు. వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఎటువంటి కొరత లేదని భాస్కర్ రావు తెలిపారు. రైతులు ఆందోళనల చెందాల్సిన అవసరం లేదు అని పేర్కొన్నారు. సకాలంలో మీకు యూరియా అందించే బాధ్యత మా పై ఉందని అవసరమున్న రైతులు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో తమ పట్టాదారు పాస్ బుక్ తీసుకొని అలాగే ఆధార్ కార్డు తీసుకెళ్లి యూరియా బస్తాలను తీసుకెళ్లాలని కోరారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 31 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి గురువారం (జూలై 31, 2025) నాడు పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి. రాజేందర్ (40 సంవత్సరాలు), జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు (36 సంవత్సరాలు), ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు (40 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి (36 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన వై. చంద్రమౌళి (36 సంవత్సరాలు), ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య (42 సంవత్సరాలు), మరియు సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డి (41 సంవత్సరాలు) ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట ఎపియంగా నర్సయ్య

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 31 :** ఎల్లారెడ్డిపేట మండల ఏపీఎంగా నరసయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డిపేట ఏపిఎంగా గత పది సంవత్సరాలుగా సమర్థవంతంగా పనిచేసి పలువురి మన్ననలను పొందిన ద్యావ మల్లేశం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఏపీఎంగా బదిలీ అయ్యారు. నాకు ఇన్ని రోజులు సహకారం అందించిన అందరికి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. వీర్నపల్లి మండలంలో ఎపియంగా ఇన్నాళ్లు పనిచేసిన నరసయ్య ఎల్లారెడ్డిపేట మండలానికి బదిలీపై వచ్చారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

**-గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కూడా ఇచ్చిన పాపాన పోలే**

**-ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 31 :** పట్టణ జువ్వాడి నర్సింగ రావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డుల మంజూరు చేయలేదని కనీసం దరఖాస్తు స్వీకరణ కూడా చేపట్టలేదన్నారు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధి లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గానికి 11 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు మరో 14 వేల మంది పేర్లను రేషన్ కార్డులలో నూతనంగా యాడ్ చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారు లందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల అందజేయడం జరుగుతుందన్నారు నిర్మాణం ఏ విధం గా జరిగితే ఆ విధంగా ఆఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవు తాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు నిరుద్యోగ యువకులకు ఇప్పటివరకు 60 వేల మందికి ఉద్యోగం ఇవ్వడం జరిగింద న్నారు గత ప్రభుత్వంలో రైతు రుణ మాఫీ చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యాధి లోనే రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే 9 రోజుల వ్యవధిలో 9కోట్ల రూపాయల రైతు భరోసా అందజేసిం దన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిం చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు ప్రతిపక్షాలు దీని రాద్ధాంతం చేయడం తగదన్నారు బీసీ కులగనన ఎస్సి ఎబిసి వర్గీకరణ కు ప్రతిపక్షాలు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు గత బి ఆర్ ఎస్ పార్టీ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవి దళితునికి ఇచ్చిన తెచ్చి తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు సామాన్య కార్యకర్త అయిన నేను నేడు మంత్రిగా అయ్యానంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని పిసిసి అధ్యక్షున్ని చేసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు ఇలాంటి అవకాశాలు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే వస్తాయని మరీ ఇతర పార్టీలోనూ ఇలాంటి గుర్తింపు లభించదన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పనిచేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్ల నియోజకవర్గం లో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం అన్నారు ప్రస్తుతం వారి తనయులు జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లు అధికారం లేకపోయినా ప్రజాభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు తండ్రికి తగ్గ తనయులుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీ గౌస్ బాబాకు సన్మానం

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, జూలై, 31 :** కరీంనగర్ పట్టణంలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ జిల్లాలో ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గా పని చేస్తున్న మహమ్మద్ గౌస్ బాబాకు ఈరోజు పదవి విరమణ జరుగుతున్న సందర్భంలో తెలంగాణ ఎంప్లాయిస్ గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ మహమ్మద్ గౌస్ బాబాకు శాలువాతో పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేస్తూ మొహమ్మద్ గౌస్ బాబా 1991 సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్ గారు పదవి బాధ్యతలు చేయగలరు మొట్టమొదటి పోస్టు కమాన్ పూర్ అక్కడి నుండి సైదాపూర్ మరియు హుజురాబాద్ నుండి ఎస్బిఐ ఏసీబీ సీఐగా అక్కడనుండి ఇంటలిజెన్స్ అక్కడి నుండి హుజరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ ఏ సి పి ప్రమోషన్ తీసుకొని మంచిర్యాల్ ఎసిపి గా అక్కడి నుండి మెట్టుపల్లి ఏసిపి పనిచేస్తూ అక్కడి నుండి బదిలీ కరీంనగర్ ఇంటలిజెన్స్ ఏసిపి గా పనిచేస్తూ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొంది జులై 31 గురువారం రోజు పదవి విరమణ పొందిన మహమ్మద్ గౌస్ బాబా పోలీస్ శాఖలో 34 సంవత్సరాలు పని చేసిన ఎక్కడ పని చేసిన కూడా అక్కడి ప్రజలు ఈరోజు వరకు కూడా మొహమ్మద్ గౌస్ బాబాను గుర్తిస్తారు పోలీస్ శాఖలో నీతి నిజాయితీతో ఎంతో మంచి పేరు సంపాదించిన మహమ్మద్ గౌస్ బాబా ఈరోజు పదవి విరమణ పొందటం చాలా సంతోషం 34 సంవత్సరాలు పోలీస్ శాఖలో పనిచేసి పదవి విరమణ ఈరోజు పొందిన మహమ్మద్ గౌస్ బాబాకు పోలీస్ శాఖ ద్వారా 150 అవార్డులు పొందినారు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఐ జి డి ఐ జి సిపి ఎస్పీల చేతుల మీద ఎన్నో ప్రశ్న పత్రాలు అందుకున్నారు ఇలాంటి నీతి నిజాయితీ పేరు గల అధికారిగా మహమ్మద్ గౌస్ బాబా పోలీస్ శాఖలో ఎంతో మంచి పేరు గుర్తింపు పొందినారు అయినా 34 సంవత్సరాల సర్వీసులు ఒక గుంట భూమి కూడా కొనలేదు సొంత ఇల్లు కూడా లేదు కానీ అయినా పని చేసిన ప్రాంతాలలో అక్కడి ప్రజల హృదయాలలో పేరు గుర్తింపు పొందిన



వ్యక్తి మహమ్మద్ గౌస్ బాబా అని తెలంగాణ ఎంప్లాయిస్ గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జెయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు మహమ్మద్ గౌస్ బాబా పదవి విరమణ కార్యక్రమానికి అన్ని డిపార్ట్మెంట్ల శాఖలకు చెందిన అధికారులు పోలీస్ శాఖలో పనిచేస్తున్న లాండ్ ఆర్డర్ ఏసీబీ స్పెషల్ బ్రాంచ్ సి బి సి ఎ డి ఇంటలిజెన్స్ మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలు కొన్ని వందలాదిమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఏ సి పి సదానందం స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీనివాస్ మాజీ ఏసీబీ డిఎస్పి వెంకటరమణ కరీంనగర్ టిఎన్జిఓ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పత్రిక విలేకరులు మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జెన్నిఫర్ లార్సన్‌కు
# మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 31 :** హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# ఇది ఎస్సారెస్పి కెనాలా, మురికి కూపమా?



**-చెత్తచెదారం, మురికినీరు చేరి వెదజల్లుతున్న దుర్గంధం**

**-సాగునీరు రాదు, ఆక్రమణకు గురైనా పట్టించుకోనిఅధికారులు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 31 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం ఎస్సీ కాలనీ సమీపం నుండి కోటిలింగాల వెళ్లే రహదారి పక్కను న్న ఎస్సారెస్పి డి 53 ట్రైలండ్ కాలువ లోసాగునీరుపారకపోగా చెత్తచెదారం ముళ్లచెట్లపొదలతో నిండికాలనీ లోని మురికి నీటితో నిండి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండ ఈగలు,దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నా పట్టించుకునే వారే కరువ య్యారు. ప్రస్తుత వర్షాకాల సమయంలో వర్షపునీరుకాలువ ద్వారా బయటికి వెళ్లకుండా నిలిచిపోయి కాలనీ ఇండ్ల లోకి మురికి నీరుచేరే పరిస్థితి. రాష్ట్ర రహదారి క్రిందినుండి ఈ కాలువ వెళ్లడం కాలువ మట్టితో నిండినీరు బయ టకు వెళ్లకపోవడంతోఈపరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే ఇదే కాలువ కోటిలింగాల రహదారి పక్కనుండి పంట చివరి భూములవరకు వెళ్లాల్సి ఉంది. సాగునీరు రాకపోగా కాలువ పొడవునా చెత్తచెదారంతో నిండిపో యింది. కాలువ ప్రక్కన నివాస గృహాలు ఏర్పడడంతో కాలువ భూమి ఆక్రమణకు గురయ్యే పరిస్థితి నెలకొన్నా ఎస్సారెస్పి అధికారులు పట్టించుకోవడం లేదనేది ప్రజల ఆరోపణ. నివాస గృహల మురికి నీరు కాలువలో చేరడంతో మురికికూపంలా మారి పోయి దుర్గంధం వెదజల్లుతుంది. కెనాల్ సమీప గృహాల వారు ఎస్సారెస్పి కాలువపైనే కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రహదారిని ఆనుకొని కొబ్బరికాయల తోపాటు తదితర దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనాల ద్వారా వెళ్లేప్రయాణికులకు,తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. వ్యవసాయానికి సాగునీరు రాక పోగా కాలువలు చెత్తచెదారంతో నిండి, మురికి కూపాల్లా మారడమే కాకుండా పూడికతో ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత ఎస్సారెస్పి అధికారులుపట్టించుకోక పోవడం విచారకరం. దీనిపై ప్రజాప్రతినిధులు మండల అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.